ప్రజాశక్తి
బుధవారం 27 ఆగష్టు 2025 8 పేజీలు
ప్రకాశం బాపట్ల

ప్రత్యామ్నాయ పంటలకు

ప్రణాళిక ఏదీ.?

- బర్లీ పొగాకును నిషేధించినా నారుమడులు పోస్తున్న రైతులు
- రైతుల్లో అవగాహన కల్పించే దిశగా చర్యలు లేకనే.!
- ధరల్లేక వర్జీనియా పొగాకు రైతులూ నష్టాలపాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పొగాకు పంట రైతులకు నష్టదాయకంగా మారింది. దీనిని కొనుగోలు చేసి సిగరెట్లు తయారుచేసి.. అమ్ముకుంటున్న వ్యాపారులు మాత్రం రూ.కోట్ల లాభాలు గడిస్తున్నారు. ఈ లాభాలతో ఎన్నో వ్యాపారాలు చేస్తున్నారు. అందుకు ఐటీసీ సంస్థ వ్యాపారాలే ఉదాహరణ. పొగాకు పండించే రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు కల్పించే పరిస్థితి లేదు. రైతులు రోడ్లెక్కినా పట్టడం లేదు. పాలకులు కూడా చివరికి వ్యాపారులకే మేలు చేసే చర్యలు తీసుకుంటుంటారు. ఈ ఏడాది బర్లీతో పాటు వర్జీనియా పొగాకు పంటలను అమ్ముకోవడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఇంకా వేలం కొనసాగుతోంది. బర్లీ పొగాకు కొనుగోళ్లు అరకొరగా ▶ 2లో

పసుపుగల్లులో ఉద్రిక్తత

- ప్రభుత్వ స్థలంలో 20 ఏళ్ల క్రితం నిర్మించిన దుకాణాలు కూల్చివేత
- పోలీసులకు, బాధితులకు మధ్య వాగ్వాదం

పోలీసుల సమక్షంలో దుకాణాలను కూల్చివేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- ముండ్లమూరు

ముండ్లమూరు మండలం, పసుపుగల్లు గ్రామంలో మంగళవారం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పసుపుగల్లు గ్రామానికి చెందిన వైసిపి మండల కన్వీనర్, మాజీ సర్పంచి చింతా శ్రీనివాస్‌రెడ్డి 20 సంవత్సరాల క్రితం పసుపుగల్లు నుంచి చింతలపూడి గ్రామం వెళ్లే మార్గంలో సర్వే నంబర్ 168లోని ప్రభుత్వ భూమిలో దుకాణాలు నిర్మించాడు. ఈ క్రమంలో పంచాయతీ కార్యదర్శి పి.మౌలాలి ఫిర్యాదు మేరకు దర్శి సిఐ వై.రామారావు, ముండ్లమూరు ఎస్ఐ కె.కమలాకర్, దర్శి ఎస్ఐ ఎం.మురళి, తాళ్లూరు ఎస్ఐ మల్లికార్జున్‌రావు, ఎఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఆక్రమణలు తొలగించేందుకు వచ్చారు. దీంతో పోలీసులను శ్రీనివాస్‌రెడ్డి, కుటుంబసభ్యులు, గ్రామస్తులు అడ్డుకున్నారు. తామే తొలగిస్తామంటూ పోలీసులతో వాదనకు దిగారు. ఇప్పుడే తొలగించాలని పోలీసులు డిమాండ్ చేశారు. దీంతో పోలీసులకు, బాధితులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు గ్రామస్తులను చెదరగొట్టారు. అనంతరం దుకాణాలను ప్రొక్లయిన్‌తో తొలగించారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో విఆర్ఒ బి.గురవయ్య, సర్వేయర్ ఎం. ఝాన్సీ, పంచాయతీ కార్యదర్శి ఎం.మౌలాలి, విఆర్ఎ వరగాని ఏసు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి రూపంలో విద్యార్థుల ప్రదర్శన

'బాల' గణేష్

మార్టూరులోని రాయల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వినాయకుడి రూపం వచ్చేలా విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల అధినేత పేరం రవీంద్రబాబు, డైరెక్టర్ స్వప్న నేతత్వంలో 250 మంది విద్యార్థులతో మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు.

- ప్రజాశక్తి, మార్టూరు రూరల్

28న ప్రతిజ్ఞా దినం పాటించండి

▶ 5లో

మాట్లాడుతున్న గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర

వృత్తిదారుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం

▶ మెయిన్ లో

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం
పాటు పడుతూ,నిరంతరం ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ..
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం సందర్భంగా
జర్నలిస్టు మిత్రులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు
వినాయక చవితి శుభాకాంక్షలు

తేళ్ళ రవికుమార్
ఎం.పి.డి.ఓ

ఎన్.మురళీమోహన్
డిప్యూటీ ఎంపిడిఓ

1) ఏ.శరత్ బాబు, నాగులుప్పలపాడు
2) ఐ.చంద్రశేఖర్, తిమ్మసముద్రం
3) ఎన్.గంగాభవాణి, కండ్లగుంట
4) వి.వెంకటేశ్వరరావు, రాపర్ల
5) డి.రంగారెడ్డి, ఈదుమూడి
6) బెనహర్, మట్టిగుంట
7) ఏ.శ్రీనివాసరావు, ఉప్పుగుండూరు
8) ఎం.సుకాంతి, మద్దిరాలపాడు
9) ఆర్.నీలావతి, ఎం.ముప్పాళ్ళ
10) జి.సి.హెచ్. కాశీనాయక్, హెచ్.నిడమానూరు
11) కె.భాస్కరరావు, కొత్తకోట
12) పోలవరపు వాణి, తిమ్మసముద్రం-2
13) శ్రీరాందాస్ సురేఖ, కె.తక్కెళ్ళపాడు
14) ఏ.దేవదానం, కనపర్తి
15) షేక్ రబ్బానీ, వి.ఆర్.పాలెం
16) ఏ.స్రవంతి, మాచవరం
17) కె.సుజాత, పోతవరం
18) షేక్ ఇమ్రాన్, చదలవాడ
19) ఐ.శ్రీదేవి, సి.హెచ్.ఉప్పలపాడు
20) బి.వినయ్ కుమార్, అమ్మనబ్రోలు-2
21) ఎస్.కె.సల్మా, దాసరివారిపాలెం
22) రమణయ్య, ఉప్పుగుండూరు -2
23) దార్ల బాలు, చవటపాలెం
24) ఎన్.జీవనసుధ, ఓబన్నపాలెం

నాగులుప్పలపాడు మండలం పంచాయతీ కార్యదర్శులు - ప్రకాశం జిల్లా

ప్రజాశక్తి కి 45 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడుతూ,
నిరంతరం ప్రజా సమస్యలను ప్రతిబింబిస్తూ..
ప్రతి అక్షరం ప్రజల పక్షం నినాదంతో ముందుకు సాగుతున్న
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్టు
మిత్రులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు...

ప్రజాశక్తి శ్రేయోభిలాషి
(ఆర్ కె)
దర్శి మండలం, ప్రకాశం జిల్లా

ఎరువుల కొరత రానివ్వొద్దు: ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

రైతులకు ఎరువుల కొరత రానివ్వవద్దని వ్యవసాయ శాఖ అధికారులకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గిద్దలూరు నియోజకవర్గం ఆరు మండలాల వ్యవసాయ అధికారులతో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గంలో సాగులో ఉన్న పంటలకు అవసరమైన ఎరువులు, ముఖ్యంగా రైతులకు సరిపడా యూరియాపై సమగ్ర విచారణ చేశారు. రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద తగినంత యూరియా స్టాక్ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. యూరియా కొరత ఏర్పడకుండా, రైతులకు అవసరమైన మేరకు ఎరువులను అందుబాటులో ఉండేలా

వ్యవసాయశాఖపై సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

చర్యలు తీసుకోవాలని, కేటాయించిన యూరియా పూర్తిగా స్థానిక రైతులకే అందేలా చూడాలని, ఎరువులు బయటకు మళ్లించే ప్రయత్నాలు చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళిక ఏదీ.?

(మొదటిపేజీ తరువాయి)

నడుస్తున్నాయి. బర్లీ పొగాకు పంటపై ప్రభుత్వం నిషేధం విధించింది. దీన్ని కొనుగోలు చేయడానికి వ్యాపారులు సక్రమంగా ముందుకు రానందునే ఈ నిర్ణయం తీసుకుంది. పైగా ఈ ఏడాది బర్లీని మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నారు. భవిష్యత్‌లోనూ ఇదే పనిచేయాల్సి వస్తుందనే భయంతో నిషేధం పెట్టారు. అయితే బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో సుమారు 90 వేల ఎకరాల్లో బర్లీ పొగాకు సాగు ఉంది. నిషేధం పెట్టాక ప్రత్యామ్నాయంగా ఏ పంటలు సాగు చేసుకోవాలి? ఆ పంటలకు అవసరమైన సహకారం ఏమిటి? పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఎలా? అనే ప్రణాళిక కనిపించడం లేదు. ఆహార పంటలు సాగుచేసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని సూచిస్తున్నారు. రైతులు ఇలాంటి మాటలు, ప్రచారాలు వినీవినీ విసుగెత్తిపోయారు. నెల క్రితమే బర్లీ పొగాకుపై నిషేధం పెట్టారు. రైతుల్లోకి పూర్తిగా వెళ్లలేదు. బర్లీకి ప్రత్యామ్నాయంగా ప్రాంతాలవారీగా ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేసి ఏఏ పంటలు వేసుకోవాలో సూచిస్తే వాటిపై రైతులు దృష్టి సారిస్తారు. ఆ తరహా చర్యలు లేవు. దీంతో నిషేధం పెట్టినా మళ్లీ నారుమడులు పోస్తున్నారు. సాగు చేస్తే కొనుగోలు ఏమిటనేదీ ప్రశ్నార్ధకంగా మారింది. తెరచాటున వ్యాపారులు ఏమైనా ప్రోత్సహిస్తున్నారా? అనేదీ ఆలోచించాలి. వ్యవసాయశాఖ సూచించకుండా రైతులు ఇష్టమొచ్చినట్లు పంటలు సాగుచేస్తే గిట్టుబాటు ధరలు కూడా తెరపైకి వస్తాయి. ఎందుకంటే గతంలో పత్తి, మిర్చి, పొగాకు పంటలకు గిట్టుబాటు ధరలు లేనప్పుడు రైతులు శనగ పంటను ప్రత్యామ్నాయంగా ఎంచుకొని సాగు చేశారు. గతంలో ఈ పంటకు ధరల్లేక రైతులు నానా అవస్థలు పడ్డారు. కోల్డ్‌స్టోరేజీల్లో రెండు, మూడేళ్ల నిల్వలు చేసుకున్నారు. వాటిని అమ్ముకోవడానికి ఎన్నో కష్టాలు పడ్డారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్‌లోనూ రావనే నమ్మకం లేదు. ఇక వర్జీనియా పొగాకు సాగు కూడా గందరగోళంగానే మారింది. ఇంకా వేలం కొనసాగుతోంది. పొగాకు పంటపై రైతులకు నిజంగానే నమ్మకం పోయింది. దీని వల్ల బతుకుతామనే ధీమా కూడా లేకుండా పోయింది. ఈ ఏడాది దాదాపుగా అందరూ నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ తరుణంలో మళ్లీ సాగుపైనే సందిగ్ధంలో ఉన్నారు. పొగాకు సాగుపై అయిష్టంగానే ఉన్నారు. ప్రత్యామ్నాయంగా మరో పంట ఏమిటనేదీ స్పష్టత లేదు. ఏ పంట పండించినా ధరల్లేక ఇక్కట్లు పడుతున్నారు. రోడ్లెక్కాలి. ఇప్పటికీ పొగాకుకు ప్రత్యామ్నాయంగా ఏ పంట వేసుకోవాలి? అనే దానిపై స్పష్టత లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకోవాలి. మంత్రులు పొగాకు పంటపై దృష్టి సారించాలి. బర్లీ నిషేధించిన ప్రాంతాల్లోనూ, వర్జీనియా తగ్గించాల్సిన ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. రైతులను ఆ దిశగా వెళ్లేలా వ్యవసాయశాఖ కూడా కసరత్తు చేపట్టాలి.

యువతకు కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

గ్రామీణ యువతలో నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో భాగంగా సార్డ్స్ సంస్థ చిల్డ్రెన్ బిలీవ్ సహకారంతో ఒక విశిష్టమైన ముందడుగు వేసింది. పుల్లలచెరువు, యర్రగొండపాలెం మండలాల్లో యువతీ యువకుల కోసం కంప్యూటర్ శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఉదయ్ కంప్యూటర్ శిక్షణా కేంద్రంతో కలిసి నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్థానిక మండల పరిషత్ సమావేశపు భవనంలో జరిగిన సభలో మండల అభివృద్ధి అధికారి బండారు శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటే నైపుణ్యాభివృద్ధి అత్యంత అవసరమని అన్నారు. కంప్యూటర్ శిక్షణ వంటి కార్యక్రమాలు యువతను సాంకేతిక ప్రపంచానికి దగ్గర చేస్తాయని చెప్పారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. యర్రగొండ పాలెం విద్యా అధికారి అంజనేయులు మాట్లాడుతూ ఈ శిక్షణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన పెంచుతుందని అన్నారు. గిరిజన అభివద్ధి సంస్థ ప్రాజెక్టు పర్యవేక్షణ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఆదివాసీ, వెనుకబడిన ప్రాంతాల్లోని యువతకు ఇటువంటి డిజిటల్ శిక్షణా కార్యక్రమాలు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఇంకా ఎంఈఓ2 మల్లు నాయక్, ఉదయ్ కంప్యూటర్ శిక్షణకారుడు నాగరాజు నాయక్ మాట్లాడారు.

ఆదుకోవాలని ఆటో కార్మికుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్రంలో స్త్రీ శక్తి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఉపాధి ఊడిందని ఆటో కార్మికులు వాపోతున్నారు. తమను ఆదుకోవాలని కోరుతూ మార్కాపురం ఆర్‌టిఒ చందనతో ఆటో యూనియన్ నాయకులు మంగళవారం మాట్లాడారు. మహిళలు బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, పురుషులు మోటార్ సైకిళ్లపై ప్రయాణిస్తున్నారన్నారు. ఆటోలో అత్యవసరమైతే తప్ప ప్రయాణం చేయడం లేదన్నారు. ఈ కారణంగా మార్కాపురం ప్రాంతంలో ఐదువేల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డాయన్నారు. పైగా కేసులు గతంలో ఎన్నడూ లేని విధంగా పెరిగాయన్నారు. జరిమానాలు అధిక మొత్తంలో పెంచడంతో భారంగా మారిందన్నారు. ఆటో కార్మికుల్లో ఎక్కువగా చదువుకున్న నిరుద్యోగులేనని తెలిపారు. కేసుల భారాన్ని తగ్గించాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్‌టిఒ చందన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకోవాలన్నారు. తరువాత డ్రస్ కోడ్ అవసరమన్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ సక్రమంగా ఉంటే తాము కేసులు నమోదు చేయబోమని చెప్పారు. ఆటో యూనియన్ నాయకులు సాంబ, బాషా, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిఒ చందనతో ఆటో కార్మికులు

కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇమ్రాన్‌ఖాన్

కూటమి ప్రభుత్వానిది అమానవీయ వైఖరి

ప్రజాశక్తి-మార్కాపురం

దివ్యాంగులపై కూటమి ప్రభుత్వానికి మానవత్వం లేదని కాంగ్రెస్ పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్‌ఖాన్ ఆరోపించారు. పింఛను పెంచినట్లే పెంచి.. ఆ తరువాత కోతలు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మార్కాపురం ప్రాంతంలోనూ ఎందరో వికలాంగులు అర్హత ఉండీ పింఛన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హత కలిగిన వారికి అన్యాయం చేస్తే తాము పోరాడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న లారీ ఓనర్లు

మార్కాపురంలో లారీ అసోసియేషన్ లేదు

విలేకరుల సమావేశంలో లారీ ఓనర్లు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో లారీ అసోసియేషన్ లేదని పలువురు లారీ ఓనర్లు వెల్లడించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లారీ ఓనర్ల తరపున ఉప్పులదిన్నె శ్రీనివాసులు, పలువురు లారీల యజమానులు పై విషయాన్ని వెల్లడించారు. బొందిలి కాశిరాంసింగ్ అనే వ్యక్తి తమను బెదిరించి తప్పుదారి పట్టించారన్నారు. ఇసుక కాంట్రాక్టర్‌తో తమకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. బొందిలి కాశిరాంసింగ్ స్వార్థం కోసం తమను వాడుకోవాలని చూశారన్నారు. తాము గ్రహించక కాశిరాంసింగ్‌తో వెళ్లడం జరిగిందన్నారు. ఇసుక రవాణా విషయంలో అగ్రిమెంట్ ప్రకారం పైకం తమకు అందజేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కూడా తమకు ఎలాంటి విబేధాలు లేవన్నారు. బొందిలి కాశిరాంసింగ్‌కు లారీ ఓనర్లతో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో బోగినేని చిరంజీవి, శ్రీను, బాబురావు, నూనె శివారెడ్డి, సుబ్బారెడ్డి, అంజి తదితరులు పాల్గొన్నారు.

నలందలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం: భారతరత్న, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, మానవతా మూర్తి మదర్ థెరీసా 115వ జయంతి సందర్భంగా మంగళవారం యర్రగొండపాలెం సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక నలంద హైస్కూల్‌లో విద్యార్థులకు 'మదర్ థెరిసా జీవితం -మానవ సేవ' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి యన్ అస్మిత్, రెండో బహుమతి సిహెచ్ పావని, మూడవ బహుమతి వై బ్లెస్సి విశ్వాస్, నాలుగో బహుమతి బి వరుణ్‌తేజ్‌రెడ్డి, ఐదవ బహుమతి పి భువంచంద్ర అందుకున్నారు. సహాయ ఫౌండేషన్ ఛైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నలందా స్కూల్ డైరెక్టర్ మేకల రామకృష్ణారెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చంద్రహాస్‌రెడ్డి, ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ సూరే శ్రీనివాసులు, జనరల్ సెక్రటరీ మెడబలిమి చిన్న, డైరెక్టర్స్ తూమాటి రాంబాబు, తూమాటి చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,CHALUVADI JESWANTH CHENCHU VENKATA SAI BADARI NARAYANA S/o.CHALUVADI ANANTHA LAKSHMI NARAYANA(Old Name) Resident of 27-3-6, Chejerla Lakshmanachari vari street, ongole, Prakasam District, Andhra Pradesh. I have changed my name as CHALUVADI JESWANTH s/o.CHALUVADI ANANTHA LAKSHMI NARAYANA(New Name) Hence after my name is known as CHALUVADI JESWANTH s/o.CHALUVADI ANANTHA LAKSHMI NARAYANA(New Name)

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. 133/2020
ఇన్
ఓ.ఎస్. 137/2009

దండే శ్రీనివాసరావు ..... పిటీషనర్
వర్సెస్
దండే అక్కచమ్మా వగైరాలు .... రెస్పాండెంట్స్
4వ రెస్పాండెంట్
దండే శేషయ్య, తండ్రి: లేట్ ప్రసాద్,
భాస్కర్ సినిమా హాల్ దగ్గర,
దర్శి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు డిక్రీలో 4వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం పై కోర్టు వారు మీకు నోటీసులు పంపించిననూ జారీ కానందున పై తెలిపిన శ్రీ కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం వాయిదా 12-09-2025వ తేదీన ఉన్నది. కావున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీ హాజరు కొరకు పేపర్ పబ్లికేషన్ వేయటం జరిగింది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, ప్లీడర్ గారి ద్వారా గానీ పై కోర్టు ఎదుట మీరు హాజరై మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపు కొనగలరు. లేనిచో మీపరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 12-09-2025
మార్కాపురం

పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం.

జనరల్ నోటీసు

ప్రకాశం జిల్లా, పాతూరు, కనిగిరి గ్రామం & మండల గ్రామస్తులందరికి యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింటు అయిన **షేక్ మౌలాలీ తండ్రి: బుడేసాహెబ్, పాతూరు,** కనిగిరి గ్రామం & మండల వాస్తవ్యుడు ప్రస్తుత నివాసం షేక్ మౌలాలి 14-270/7/8/1, పుచ్చమెట్ట రెవన్యూ వార్డు నెం.14, దరిశి-523247. లో పనుల నిమిత్తమై వెళ్ళి నివసిస్తున్నాడు. నా క్లయింటుఅమ్మగారైన షేక్ గోగులపల్లె బీబీ భర్త: బుడే సాహెబ్ నాకు 24.12.2018 న ఒంగోలు రోడ్డు నందు గల ఎ.సి.0.04 1/3 సెంట్స్ ఖాళీ స్థలమును నా క్లయింటుకు సెటిల్‌మెంట్ పత్రము ద్వారా (రిజిస్టర్డ్) సర్వేనెం.862 వ్రాయించి యిచ్చినది. ప్రస్తుతము కొందరు వ్యక్తులు మరియు నా క్లయింటు అన్నదమ్ములు దానిని అన్యాక్రాంతము చేయాలని ప్రయత్నిస్తున్నారు. అట్లు ఎవరైనా కొనిన, అమ్మిన వారు నేను తీసుకొనబోయే సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని యిందు మూలముగా తెలియజేసేది. ప్రస్తుతము కనిగిరి కోర్టులో పెండింగ్‌లో వుండి వున్నది.

షెడ్యూలు: ప్రకాశం డి.మార్కాపురం రి డి కనిగిరి సబ్.డి కనిగిరి (మం), కనిగిరి గ్రామంలో కోరుమెట్ట సర్వేనెం. 862, ఎ.సి.9.90 సెంట్స్ వ్యష్టి భూమికి **హద్దులు: తూర్పు:** ఒంగోలు రోడ్డు, **దక్షిణం:** దారి, **పడమర:** దార్ముమల్లి నరసయ్య భూమి, **ఉత్తరం:** షేక్ పెద మస్తాన్ బాషా అమ్మిన స్థలం. ఈ హద్దులు లోని ఎ.సి.0.08 1/3 సెంట్స్ గల భూమిలో సమిష్టిన ఎ.సి 0.041/3 సెంట్స్ గల ఖాళీ స్థలమున మాములు దార్లు, వగైరా యూజ్‌మెంటు హక్కులున్న.

ఇట్లు: **దేగల రాజేంద్రప్రసాద్,**
ఫిర్యాధి దారుని తరుపు న్యాయవాది,
డి.నెం.42-1-120, తూరుపుపాలెం,
ఒంగోలు-523001, ప్రకాశం జిల్లా.
కనిగిరి
తేది:26.08.2025 సెల్: **9000866106**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P NO: 51/2023
IN
O.S.NO: 24/2018

గోళ్ళ శంకరయ్య .. డి.హెచ్.ఆర్
వర్సస్
వల్లెల చెన్నారెడ్డి చనిపోతే ఆయన వారసులు
వల్లెల వెంకటనరసమ్మ వగైరాలు ..జె.డి.ఆర్
To
3వ జె.డి.ఆర్ చిరునామా
వల్లెల రాజేశ్వరరెడ్డి తండ్రి లేట్ చెన్నారెడ్డి,
హిందూ, వయస్సు సుమారు 35సం.లు,
రాజకీయ నాయకుడు, చిన్న కందుకూరు గ్రామం,
అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు E.Pలో డి.హెచ్.ఆర్ మీ నుండి E.P పరిహారం రాగోరి పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ:02-09-2025న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 26-08-2025 ఇట్లు
శ్రీ భూపని వెంకటేశ్వరరావు,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
సెల్ నెం. 9866008671

అధికారుల నిర్లక్ష్యం.. రైతులకు శాపం

గుండ్లకమ్మ కాలువ బ్రిడ్జితో రైతుల ఇక్కట్లు

వర్షానికి నీట మునుగుతున్న పొలాలు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

అంచనాలు లేకుండా గుండ్లకమ్మ కాలువలపై నిర్మించిన బ్రిడ్జీల కారణంగా రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. నాగులప్పలపాడు మండలం ఉప్పుగుండూరులో గుండ్లకమ్మ ఎడమ కాలువ పరిధిలోని 15ఎల్ ఆర్ కాలువ పరిధిలో 315 సర్వే నెంబరు సంబంధించి పొలాల సమీపంలో గుండ్లకమ్మ కాలువపై బ్రిడ్జి నిర్మించారు. దీంతో పొలాల్లో నీరు బయటకు పోయే మార్గం లేకుండా పోయింది. ఫలితంగా చిన్నపాటి వర్షాలకు సైతం ఆప్రాంతంలోని సుమారు 50 ఏకరాలకు పైగా నీట మునుగుతోంది. వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గతంలో గుండ్లకమ్మ కాలువ లేనప్పుడు వర్షం నీరు ప్రక్కనే ఉన్న డొంకలోకి వెళ్లి అక్కడ నుంచి దిగువ ప్రాంతానికి వెళ్లేవి. బ్రిడ్జి నిర్మించేటప్పుడు అండర్ గ్రౌండ్‌గా పైపులు వేయాలని, లేకుంటే తమ పొలాలు నీటమునుగుతాయని రైతులు చెప్పారు.అయిన్పటికీ రైతుల మాటలు లెక్కచేయకుండా బ్రిడ్జి నిర్మించారు. దీంతో నీరు పోయే మార్గం లేక పొలాలు నీట మునుగుతున్నాయి. మిర్చి ,శనగ తదితర పంటలు సాగు చేయడానికి వీలు కావడం లేదు. దుక్కులు దున్నేం దుకు ట్రాక్టర్లు కూడా పొలాల్లోకి వెళ్లే పరిస్థితి లేదు. ప్రతి సంవత్సరం పంటలు నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే నీరు

నీట మునిగిన పంటలు

నిలిచి చెరువులను తలపిస్తున్నాయి ఇప్పటికైనా గుండ్ల కమ్మ ప్రాజెక్టు అధికారులు ఆప్రాంతాన్ని పరిశీలించి అండర్ గ్రౌండ్ పైపులైన్లు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు.

కాలువపై నిర్మించిన బ్రిడ్జి

పంటలు సాగు చేయలేదు

- పోలినేని సింగారావు ఓబన్నపాలెం

గుండ్లకమ్మ కాలువకు ఆనుకొని రెండు ఎకరాలు పొలం ఉంది. కాలువపై బ్రిడ్జి ఎర్పాటు చేసేక్రమంలో వర్షపు నీరు పోయే మార్గం చూపకుండా బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. వరదకు ముంపుకు గురై కాలువపొరుదల నుంచి పది సంవత్సరాలుగా పంటలు సాగు చేయలేదు.

ప్రతి ఏటా నష్టమే...

- కొప్పర్తి శ్రీనివాసరావు, ఉప్పుగుండూరు

గుండ్లకమ్మ ఆనుకొని రెండు ఎకరాలు మెట్టభూమి ఉంది. గుండ్లకమ్మ కాలువ నిర్మాణం వల్ల వర్షపు నీరు పోయేమార్గం లేదు. ఆలస్యంగా పంటసాగు చేస్తే ఆదును దాటిపోతుంది. ప్రతి సంవత్సరం పెట్టిన పెట్టుబడులు కూడా రావడంలేదు. ప్రతిఏటా నష్టాలు తప్పడం లేదు.

మట్టి బొమ్మలు వాడుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

జెవివి నాయకులు డాక్టర్ చెన్నకృష్ణ

ప్రజాశక్తి-పామూరు

మాట్లాడుతున్న చెన్నకృష్ణ

జన విజ్ఞాన వేదిక పామూరు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మదర్ కేర్ పబ్లిక్ స్కూల్‌లో వినాయక చవితి సందర్భంగా వాడుతున్న ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ బొమ్మల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ చెన్న కృష్ణయ్య మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వల్ల భూమి, నీరు మరియు గాలి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఇది నీటిలో కలపడం ద్వారా అవి కరగకపోగా వాటిని తిన్న చేపలను మనం తినడం వల్ల విపరీతమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ఉపయోగించే డిజే బాక్సులు వల్ల ధ్వని కాలుష్యం పెరిగి ముసలి వాళ్లు మరియు చిన్నపిల్లలు ఆరోగ్య సమస్యలు వినికిడి సమస్యలు తెచ్చుకుంటన్నారని తెలియజేశారు. అందువల్ల విద్యార్థులు మట్టి బొమ్మలను ఉపయోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలియజేశారు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సభ్యులు కే శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన విధానం కలిగి ఉండాలని మూఢో విశ్వాసాలను విడనాడాలని తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణ చిన్నతనం నుంచే అలవర్చుకోవాలని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి.రామబ్రహ్మం మాట్లాడుతూ తమ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక వారు నిరంతరం సైన్స్ పర్యావరణ వంటి అంశాల పట్ల అవగాహన కల్పించడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు.

వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్యకర్తలు

బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-చీమకుర్తి : జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళ వారం స్థానిక బూచేపల్లి కమలాకర్ రెడ్డి పార్కులో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో ఆమె దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డితో కార్యకర్తల నడుమ భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా వ్యాప్తంగా పలువురు నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమాజీ మంత్రి మేరుగ నాగార్జున, రాష్ట్ర వైసిపి సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఒంగోలు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ చుండూరు రవి, జడ్పిటిసిల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, చీమకుర్తి జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎస్ఎన్ పాడు జెడ్పిటిసి దుంప రమణమ్మ, వైసీపీ రాష్ట్ర నాయకులు కాకుమాను రాజశేఖర్, జిల్లా నాయకులు మన్నం శ్రీధర్ బాబు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు సుందర్ రామిరెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు, దర్శి నియోజకవర్గాల నుంచి వైసిపి నాయకులు, కార్యకర్తలు పలువురు బూచేపల్లివెంకాయమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

కిడ్నీ వ్యాధితో ఒకరు మృతి

వరుస మరణాలతో మండల ప్రజల ఆందోళన

ప్రజాశక్తి-పీసీపల్లి

కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంగళవారం ఉదయం ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని మారెళ్ళకు చెందిన సత్తెనపల్లి కోటేశ్వరరావు (55)ఆటో డ్రైవర్. గత కొన్ని సంవత్సరాలుగా కిడ్నీవ్యాధితో అల్లాడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నాడు. పరిస్థితి విషమించి మంగళవారం ఉదయాన్నే మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు, కొడుకు వున్నారు. ఈ మధ్యకాలంలో కిడ్నీ వ్యాధితో మండలంలో వరుసగా ముగ్గురు చనిపోయారు. గత 15 రోజులు నాడు మండలంలోని దివాకర పురంకు చెందిన వజ్రాలు చిన్నయ్య చనిపోయారు. ఐదు రోజుల నాడు బుడ్డారెడ్డిపల్లికి చెందిన చెరుకూరి నారయ్య మృతి చెందాడు. ఈ ఈమధ్య చనిపోయిన వారందరూ కూడా దళిత పేదలు కావటం విశేషం. వీటన్నిటికీ కారణం కలుషిత నీరు తాగడమేనని అని వైద్యులు చెబుతున్నారు.

గ్రావెల్ టిప్పర్లు పట్టివేత

ప్రజాశక్తి-మద్దిపాడు

అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న నాలుగు టిప్పర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బూరెపల్లి కొండను ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్లో తవ్వి తరలిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్సై శివరామయ్య తన సిబ్బందితో కలిసి రెండు గ్రావెల్ టిప్పర్లు, మరో రెండు ఖాళీ టిప్పర్లను అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించారు. పట్టుబడిన లారీలు బాపట్ల జిల్లా నాయకులకు చెందినవిగా సమాచారం.

జిల్లా ప్రజలకు మంత్రి వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

మంత్రి డాక్టర్ స్వామి

ప్రకాశం జిల్లా ప్రజలకు మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. సకల శాస్త్రాలకు అధిపతిగా, బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తిశ్రద్ధలతో హిందువులు గణనాథుడిని ఆరాధిస్తారని ఆయన పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలన్నారు. గణనాథుని ఆశీసులు అందరిపై ఉండాలని, అందరికి మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదని భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రజలను ఏకం చేసి, వారిలో జాతీయ భావాన్ని నింపేందుకు దోహదపడిన ఒక సామాజిక స్ఫూర్తి అన్నారు. అటువంటి గణనాథుని మండపాలకు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. గణనాథుని మండపాలకు కూటమి ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు తెలిపారు.

మాజీమంత్రి సురేష్ వినాయకచవితి శుభాకాంక్షలు

ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-కొండపి : మన భారతీయులు జరుపుకొనే ముఖ్యమైన పండుగలలో వినాయకచవితి పండుగ అని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రజలందరికీ వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు. పార్వతి పరమేశ్వరులు కుమారుడైన వినాయకుని పుట్టిన రోజుని వినాయకచవితి జరుపుకుంటామని ఈ పండుగను పురస్కరించుకొని ప్రజలకు, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, అధికారులకు శుబాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నిండాలని ఆయన కోరారు.

223 విగ్రహాలకు అనుమతులు

ప్రజాశక్తి-కొండపి : కొండపి సర్కిల్ పరిధిలోని నేడు జరిగే వినాయకచవితి పండుగ పురస్కరించుకొని 223 విగ్రహాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందని కొండపి సర్కిల్ సిఐ సోమ శేఖర్ తెలిపారు. కొండపి మండలంలో 76, మర్రిపూడి 68, పొన్నలూరు 79 విగ్రహాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తావు ఇవ్వకుండా పండుగను బాగా జరుపుకోవాలని ఆయన కోరారు. విగ్రహాల ఊరేగింపు రోజు అతిగా బాణాసంచా, డిజేలు వాడకం తగ్గించుకోవాలని సూచించారు.

బోర్డు నిర్ణయించిన మేరకే పొగాకు సాగు చేయాలి

పొగనారుమళ్ల పెంపకంపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కొండపి

పొగాకు బోర్డు నిర్ణయించిన మేరకే పొగాకు రైతులు పంట పండించాలని వేలం నిర్వహణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. కొండపి పొగాకు వేలం కేంద్రం పరిధిలోని పొగనారుమళ్లు పెట్టే రైతులకు మంగళవారం నాడు పొగాకు బోర్డులో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులతో వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ పొగాకు బోర్డు ఎఫ్‌సివి పొగాకుకు దేశీయంగా మరియు విదేశాలలో గల గిరాకీని మరియు మార్కెట్ లో ప్రస్తుతం ఉన్న నిల్వలను దష్టిలో పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 పంట కాలానికి 142 మిలియన్ కేజీల ఉత్పత్తికి అనుమతించినట్లు తెలిపారు. గత సంవత్సరంలో అధిక పరిమాణంలో పండించిన పంట వలన రైతులు వేలం కేంద్రాలలో పొగాకు

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అమ్ముకోవడానికి ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం రైతులు పొగాకు బోర్డు నిర్ణయించిన పంట పరిమితిలోనే పొగాకు పండించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. పొగాకు పంట నియంత్రణలో భాగంగా నర్సరీ దశ నుండి అన్ని నియమ నిబంధనలు అమలుపరచడానికి పొగాకు బోర్డు అవసరమైన అన్ని చర్యలు చేపడుతుందన్నారు. రిజిస్టేషన్ పొందిన రైతులకు మాత్రమే ఎన్ఐఆర్‌సిఐ(సిటిఆర్ఐ) సంస్థ వారు విత్తన సరఫరా చేయడం జరుగుతుందని హెక్టారుకు 3.5 మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. నారుమడులకు ప్రత్యేక అధికారుల బృందం తనిఖీ చేస్తుందని మరియు బోర్డు రిజిస్ట్రేషన్ లేకుండా నర్సరీలు సాగు చేసే వారిపై బోర్డు తగిన చర్యలు తప్పవని అన్నారు. రిజిస్ట్రేషన్ లేని నర్సరీల నుంచి నారు కొనుగోలు చేసి, పొగాకు సాగు చేస్తే వారి రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయబతుందన్నారు. రిజిస్టర్ చేయబడిన నారుమడులను పొగాకు బోర్డు మరియు సిటిఆర్ఐ సాంకేతిక బంధం నిత్యం పర్యవేక్షించి, ఉత్తమ యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించి రైతులకు మేలైన ఆరోగ్యకరమైన పొగాకు నారును పెంచేందుకు సహాయ సహకారాలను అందించనున్నట్లు తెలిపారు.



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

మదర్ థెరిస్సాకు ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

నోబెల్ అవార్డు గ్రహీత, మానవతామూర్తి మదర్ థెరిస్సా సేవలు అందరికి ఆదర్శనీయమని ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య తెలిపారు. మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్నగా ఉన్న ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదర్ థెరిస్సా సేవకు ప్రతీక అని తెలిపారు. ఆమె తన జీవితమంతా పేదవారికి, నిరుపేదలకు, రోగులకు, అనాధలకు సేవలు అందించినట్లు తెలిపారు. మానవత్వమే మతమని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహిళ మదర్ థెరిస్సా అని తెలిపారు. ఆ చూపిన మార్గం ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : సంతమాగులూరు శాఖా గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నోబెల్ గ్రహీత, భారతరత్న కీర్తిశేషులు మదర్ థెరిసా జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

బూచేపల్లికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రకాశం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ వెంకాయమ్మ జన్మదినం సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తిలోని ఆమె నివాసంలో వెంకాయమ్మను జడ్‌పి వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ, సుందర్ రావు పర్చూరు వైసిపి యువ నాయకులు గర్నేపూడి రవిచంద్, అనూష దంపతులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో పర్చూరు నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షుడు ఆసోది బ్రహ్మ రెడ్డి,ద్రోణాదుల గ్రామ సర్పంచి వంకాయలపాటి భాగ్యరావు, బొల్లాపల్లి బెన్నిబాబు, నూకతోటి శామ్యూల్ దొప్పలపూడి నాగార్జున ఉన్నారు.

ఉపాధి పనులపై గ్రామ సభ

ప్రజాశక్తి- చెరుకుపల్లి

మండల పరిధిలోని కనగాల గ్రామంలో ఉపాధి హామీ పనులపై గ్రామ సభ నిర్వహించారు. సామాజిక తనిఖీ బందం ఐఇసి (ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్) బందం ద్వారా ఉపాధి శ్రామికులకు ఉపాధి హామీ చట్టం హక్కులు, రాజీలేని అంశాలు, ఎంపిక చేయబడిన పనులు, సామాజిక తనిఖీ గురించి గ్రామ సభ, పిఆర్ఎ మ్యాప్ ద్వారా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పిలు విజయ్ భాస్కర్ , వి.కనకరావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ రజియా, ఉయ్యూరు శివకృష్ణ ,పంచాయతీ కార్యదర్శి సురేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ ఉయ్యూరు హరికిరణ్ , డిఆర్‌పిలు కూలీలు పాల్గొన్నారు.

అమెరికా ఆంక్షలను తిప్పికొట్టాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి వేటపాలెం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమెరికా ఆంక్షలను తిప్పి కొట్టాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. వేటపాలెం మండలం రామన్నపేట పంచాయతీ పరిధిలోని ఆక్వా అసోసియేషన్ కార్యాలయంలో ట్రంప్ సుంకాలు ఆక్వా రంగంపై ప్రభావం అనే అంశంపై ఆక్వా రైతు సంఘం, ఏపీ రైతు సంఘం, కౌలు రైతు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆక్వా అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్ల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ అమెరికా సుంకాలకు వ్యతిరేకంగా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.ప్రపంచీకరణ నేపథ్యంలో డబ్ల్యుటిఒ ఒప్పందాల వల్ల పూర్తిగా వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో మన దేశ ప్రజలు తీవ్రంగా నష్టపోతామని ఆనాడే ప్రభుత్వాలకు సూచించినట్లు తెలిపారు. ఇప్పుడు దాని ప్రభావం ఈ రూపంలో కనిపిస్తుందన్నారు. ప్రస్తుతం ఆక్వా రంగం కష్టకాలంలో ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించడం దారుణమైన చర్యగా అభివర్ణించారు. ఆక్వా రంగాన్ని వ్యవసాయ రంగంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని గతంలోనే డిమాండ్ చేసినట్లు చెప్పారు. అమెరికా మన దేశం ఎగుమతులపై భారీ సుంకాలు విధించడం వల్ల వ్యవసాయం, అనుబంధ రంగాలపై తీవ్ర ప్రభావం నెలకొందన్నారు. మరోవైపు సుంకాలు అమలు ప్రారంభం కాకపోయినా రాష్ట్రంలో వ్యాపారులు అన్ని కౌంట్ రొయ్యల ధరలు తగ్గించడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదని విమర్శించారు.తేళ్ల రామయ్య మాట్లాడుతూ రొయ్యలు కొనుగోలు ఫీడ్ తయారీ, పిల్ల సప్లై కంపెనీలు, వివిధ రాజకీయ నాయకుల కను సన్నల్లో నడుస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు వారితోనే చర్చలు సంప్రదింపులు జరిపి సామాన్య రొయ్యల రైతులకు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమంచి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్ ధర ఒకటిన్నర రూపాయి తగ్గించాలని, ఈ రంగంపై వేస్తున్న భారాలను తగ్గించాలన్నారు. ఫీడ్ ముడి పదార్థాల రేట్లు తక్కువగా ఉన్న కంపెనీలు ధరలు తగ్గించకపోవడం పట్ల ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. రొయ్యల ధరలు నిర్దిష్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. పల్లపోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశీయ మార్కెట్ ను పెంచుకునే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం నాయకుడు సూర్యనారాయణ, ప్రకాశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు జె.జయంతి బాబు, బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షులు తలపల రామారావు, కౌలు రైతు సంఘం కార్యదర్శి పి.కొండయ్య, చీరాల డివిజన్ సిఐటియు నాయకుడు నలతోటి బాబూరావు, సిఐటియు మండల నాయకులు మచ్చ అయ్యప్ప రెడ్డి, రొయ్యల రైతులు రాంబాబు, జరుగుల రమేష్, జగదీష్, ముంగర వెంకటరామయ్య, మోటుపల్లి శంకర్, మద్దినేని శ్రీనివాసరావు, ఆదియ్య, చీరాల ప్రాంత ఆక్వా రైతులు, వ్యాపారులు, ఫీడ్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కార్యదర్శి హరిబాబు

సత్యమూర్తి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సత్యమూర్తి మృతి పార్టీకి తీరని లోటు

ఐఎల్‌టిడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.ధనలక్ష్మి

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేడికొండ సత్యమూర్తి మృతి సిపిఎంకు తీరని లోటని ఐఎల్‌టిడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కె.ధనలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని కొర్రవానిపాలెంలో సత్యమూర్తి సంతాప సభ సిపిఎం మండల కార్యదర్శి ఎం. ఆంజనేయులు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మి మాట్లాడుతూ సత్యమూర్తి అనేక పోరాటాలలో కీలక పాత్ర పోషించారన్నారు. ఐఎల్‌టిడిలో పనిచేస్తూ సెలవుల రోజుల్లో ఈ ప్రాంతంలో ఉద్యమాలకు ఊపిరి పోస్తూ ముందుకు నడిచారని తెలిపారు. సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక పోరాటాలలో సత్యమూర్తి కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎల్‌టిడి ఫెడరేషన్ అధ్యక్షుడు సుధాకర్, చీరాల ఏరియా కార్యదర్శి ఎన్.బాబూరావు, మండల కమిటీ సభ్యులు వై. రవీంద్రబాబు, డి .మాణిక్యరావు, టి. రామారావు, తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

అసిస్టెంట్ మేనేజర్ వేధింపులను నిరసిస్తూ

ఆర్‌టిసి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఎస్‌కె. మహబూబి వేధిం పులను నిరసిస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి డిఎవి.సుబ్బారావు, బాపట్ల జిల్లా కార్యదర్శి పి. తిరుపతిరెడ్డి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎ.అయ్యప్ప రెడ్డి మాట్లాడుతూ కలక్షన్స్ తక్కువగా వస్తున్నాయనికార్మికులను వేధించడం అసిస్టెంట్ మేనేజర్‌కు రోజూ పరిపాటిగా మారిందన్నారు. దీంతో కార్మికులు మనస్తాపానికి గురవుతున్నట్లు తెలిపారు. బైపాస్ సర్జరీ చేయించుకున్న ఎడిసి జయసింహారెడ్డికి ఒంగోలు డిపోకు బదిలీ అయినప్పటికీ ఆయను రిలీవ్ చేయకుండా వేధింపులకు గురిచేయడం దుర్మార్గమని విమర్శించారు. జయ సింహారెడ్డిని వెంటనే రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. డిపోలో అనేక సమస్యలు ఉన్నప్పటికీ వాటి పరిష్కారానికి డిపో మేనేజర్ లేకపోవడం విచారకరమన్నారు. 300 మంది కార్మికులు పనిచేయుచున్న డిపోలో టాయిలెట్స్, తాగునీటి సౌకర్యం కూడా లేదన్నారు. కండక్టర్లు టికెట్స్ ఇచ్చేందుకు సరైన టిమ్స్, పేపర్ రోల్స్ , బస్సుల్లో చార్జింగ్ పాయింట్లు లేవన్నారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి కార్మికులు, సిఐటియు అనుబంధ సంఘాలు ఫ్రూట్ వండర్స్ యూనియన్ కార్యకర్తలు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కార్మికులు

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

స్వామితా పథకం ద్వారా నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సుమారు 220 మంది విద్యా వాలంటీర్లను సిద్ధం చేయాలని డిప్యూటీ తహశీల్దారు అనగాని శాంతలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల సమైక్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంత లక్ష్మీ మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే ఈ పథకం కింద విద్య వాలంటీర్లకు ఒక్కొక్కరికి పదిమంది చొప్పున మండలంలో 2200 మంది నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దవచ్చునని తెలిపారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చిన్న సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రతినెలా సమావేశాలు నిర్వహించుకుని ఆర్థిక లావాదేవీల గురించి చర్చించుకోవాలన్నారు. పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆగస్టు 15న మండల సమైక్య అధ్యక్షులు జాలాది ధనలక్ష్మి, ఎపిఎం శ్రీమన్నారాయణ, ఇఓఎ కొనకాల ఉషారాణి పీడీ నుంచి ఉత్తమ అవార్డులు అందుకున్నారు. అందులో భాగంగా అవార్డు గ్రహీతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు నరేంద్ర, రజని, ఆనోక్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న సిబ్బంది

మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు
- డిజెఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విగ్రహాల పంపిణీ

మట్టి వినాయకులను అందజేస్తున్న దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. డిజెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్, టిడిపి కార్యాలయంలో, కొత్తపట్నం బస్టాండ్, రత్నమహల్ సెంటర్‌లో ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల దంపతులు పాల్గొని విగ్రహాలను పంపిణీ చేశారు. విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మదినమైన చవితి నాడు ప్రజలు మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. డిజెఆర్ ట్రస్టు ద్వారా ఉచితంగా మట్టి విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేయటం సంతోషంగా ఉందన్నారు. డిజెఆర్ ట్రస్టు భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ ట్రస్టు సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల కుమార్తెలు అనీషా లక్ష్మి, తనూజ లక్ష్మి, టిడిపి ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బోడపాటి వెంకట్, కార్పొరేటర్ దాచర్ల వెంకట రమణయ్య, నండూరి చంద్ర, ట్రస్టు సభ్యులు నిడమానూరి పావని, షేక్ ఆరిఫా, దొండపాటి అనూష, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

28న ప్రతిజ్ఞా దినం పాటించండి

- విద్యుత్ వీరులను స్మరిస్తూ మరో పోరాటానికి సిద్ధం కావాలి
- వామపక్ష పార్టీల పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఈ నెల 28న జిల్లావ్యాప్తంగా ప్రతిజ్ఞా దినం పాటించాలని వామపక్ష పార్టీలు మంగళ వారం నాడు ఒక ప్రకటనలో కోరాయి. 2000 ఆగస్టు 28న హైదరాబాద్ బషీరాబాగ్‌లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన మహా ఉద్యమంలో పోలీసులు కాల్పుల్లో రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి వంటి అమరవీరులు ప్రాణాలు అర్పించారన్నారు. వారి త్యాగం విద్యుత్ రంగ ప్రైవేటీకరణను కొంతకాలం ఆపగలిగిందన్నారు. ఈ నెల 28న ప్రతిజ్ఞా దినంగా జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ (ఎంఎల్), సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలు సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు ఆ పార్టీ కార్యదర్శులు ఎస్‌కె.మాబు, ఎం.ఎల్.నారాయణ, డివిఎన్.స్వామి, సిహెచ్.సాగర్, నాయకులు కె.లలితకుమారి తెలిపారు. నాటి ఉద్యమ ప్రభావం వల్ల పాలకులు రెండు దశాబ్దాల పాటు విద్యుత్ జోలికి వెళ్లలేదన్నారు. పాలకులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం మరోసారి విద్యుత్ సంస్కరణలను అమలు చేసే తరుణంలో రైతులు-వినియోగదారులు మరింతభారం భరించాల్సిన పరిస్థితి తలెత్తుతోందని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి. విద్యుత్ రంగాన్ని ప్రైవేట్, కార్పొరేట్ దోపిడీకి వదిలేయకుండా ప్రజల హక్కులను కాపాడే దిశగా పోరాటాలకు సిద్ధం కావాలని, అమరుల స్ఫూర్తితో విద్యుత్ రంగాన్ని కాపాడేందుకు మరోసారి ఏకమవ్వా లని నాయకులు పిలుపునిచ్చారు.

ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో

కాన్పుల వివరాలు నమోదు చేయాలి

శిక్షణా తరగతులలో డిఎంహెచ్ఒ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డిఎంహెచ్ఒ టి.వెంకటేశ్వర్లు

ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో కాన్పుల వివరాలను ఆర్‌సిహెచ్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సమావేశ మందిరంలో ఆర్‌సిహెచ్ 2.0, పునరుత్పత్తి, శిశు ఆరోగ్య పోర్టల్ 2.0పై మంగళవారం శిక్షణా తరగతులు నిర్వహించారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఆర్‌సిహెచ్ 2.0 పునరుత్పత్తి, శిశు ఆరోగ్య పోర్టల్ - వెర్షన్ 2.0 ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అప్‌గ్రేడ్ చేయబడిన డిజిటల్ ప్లాట్‌ఫామ్ అని తెలియజేశారు. ఇది దేశవ్యాప్తంగా ప్రసూతి, శిశు, పునరుత్పత్తి ఆరోగ్య సేవల పంపిణీ, పర్యవేక్షణ, రిపోర్టింగ్‌ను క్రమబద్ధీకరణ బలోపేతానికి రూపొందించారన్నారు. జిల్లాలో గ్రామీణ, పట్టణ ఆరోగ్యకేంద్రాలలో పనిచేసే అన్ని క్యాడర్లకు శిక్షణ ఇస్తున్నామన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఆభా ఇంటిగ్రేషన్ - ప్రత్యేక గుర్తింపు కోసం ఆధార్ లేదా ఆభా ఐడితో లబ్ధిదారుల నమోదును అనుమతిస్తుందన్నారు. వెబ్, మొబైల్ యాక్సెస్ ఆర్.సి.హెచ్ 2.0 మొబైల్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయి సిబ్బందికి, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు ప్రోగ్రామ్ మేనేజర్‌లకు అందుబాటులో ఉందన్నారు. రియల్ టైమ్ డేటా సర్వీస్ డెలివరీ, తక్షణ రికార్డింగ్, ట్రాకింగ్‌ను ప్రారంభిస్తోందన్నారు. ఖచ్చితత్వం, సమయ పాలనను మెరుగుపరుస్తుందన్నారు. మెరుగుపరచబడిన మాడ్యూల్స్ లబ్ధిదారుల నమోదు, ఇమ్యునైజేషన్, కుటుంబ నియంత్రణ, హై రిస్క్ ట్రాకింగ్ పనితీరు పర్యవేక్షణను అందిస్తుందన్నారు. ప్రసూతి, శిశు, పునరుత్పత్తి ఆరోగ్య సేవలను ఎలా నమోదు చేస్తాం, ట్రాక్ చేస్తాం, పర్యవేక్షిస్తామనే అనే విషయాలను మరింత మెరుగుపరుస్తుందన్నారు. కార్యక్రమంలో డిపిఎంఒ డాక్టర్ సౌజన్య, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వాణిశ్రీ, ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారులు డాక్టర్ రాహుల్, డాక్టర్ సుజన, డిపిఒ సుబ్బలక్ష్మి, మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన

సిబ్బందిని ఎప్పటికీ మరిచిపోము..

ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లాలో విధులు నిర్వహిస్తూ వివిధ కారణాలతో మరణించిన, రిటైర్ అయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు, మరియు హెూం గార్డులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ అన్నారు. సమాజ రక్షణలో ప్రాణాలర్పించిన సిబ్బందిని ఎప్పటికీ మరిచిపోమని తెలిపారు. మరణించిన మరియు రిటైర్ అయిన పోలీసు సిబ్బంది కుటుంబాలతో, హెూమ్ గార్డ్స్ సంక్షేమం కొరకు జిల్లా ఎస్పీ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరితోనూ స్వయంగా మాట్లాడి, వారికి అందాల్సిన ప్రయోజనాలు, ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విధులు నిర్వర్తిస్తూ మరణించిన కీర్తిశేషులు ఎ. మురళి (పి.సి.2665) సతీమణి సుధారాణికి ఇన్సిడెంటల్ చార్జెస్ కింద రూ. 25,000 చెక్కును జిల్లా ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ సీతారామిరెడ్డి, ఎ.ఎ.ఒ పి.ఇ. విజయ కుమార్, డీపీఓ సూపరింటెండెంట్‌లు యస్.కె.సంధానిబాషా, డి.శైలజ, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా వెంకాయమ్మ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నేతలు

జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ జన్మదిన వేడుకలు మంగళ వారం వారి స్వగ్రామం చీమకుర్తిలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో వైసిపి ఒంగోలు సమన్వయ కర్త చుండూరు రవిబాబు, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాలడుగు రాజీవ్, కొత్తపట్నం ఎంపీపీ లంక పోతు అంజిరెడ్డి పలువురు వైసిపి నాయకులు పాల్గొని వెంకాయమ్మకు శుభాకాంక్షలు తెలిపారు.

- ప్రకాశం జిల్లా ప్రజలకు వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా.బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు ఎస్పీ వినాయక చవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి మరియు మీడియా మిత్రులకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. గణేష్ నిమజ్జనాల సందర్భంగా ప్రజలు పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌ను

సమర్ధవంతంగా అమలుచేయాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తేనే దళిత, గిరిజన కాలనీల అభివద్ధి సాధ్యమవుతుందని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. ఒంగోలులో మంగళవారం జరిగిన జిల్లా బడ్జెట్ వాచ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రూపొందించిన ఎస్.ఓ.పీను అర్థం చేసుకొని సంఘ నాయకులు చురుకుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరవది సుబ్బారావు, యానాది హక్కుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు, దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్టేట్ కోఆర్డినేటర్ ఎం.హేమలత పాల్గొన్నారు.

మట్టి వినాయకుల తయారీపై పోటీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మట్టి వినాయకులతో విద్యార్థులు

మండలంలోని గంగారంలోని హనుమంత రావు స్కూల్‌లో మంగళ వారం నాడు విద్యార్థులకు మట్టి వినాయకుల తయారీపై పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ అభినందించారు. కార్యక్రమంలో ఫ్రీడమ్ బర్డ్స్ మాల్యాద్రి పాల్గొన్నారు.

29 వరకు దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆయేషాబేగం

ప్రకాశం జిల్లాలో 26 బార్ల దరఖాస్తు స్వీకరణ గడువు ఈ నెల 29 వరకు తొలగించినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్. ఆయేషాబేగం తెలిపారు. జిల్లాలో జనాభా ప్రతిపాదికన ఓపెన్ కేటగిరీలో 26 బార్లు కేటాయించామని, ఇందులో ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 16, మార్కాపురం మున్సిపాలిటీ 5, చీమకుర్తి మున్సిపాలిటీ 1, పొదిలి మున్సిపాలిటీ 1, దర్శి మున్సిపాలిటీ 1, కనిగిరి మున్సిపాలిటీ 1 మరియు గిద్దలూరు మున్సిపాలిటీ 1, గీతకులాల సంబంధించి 3 బార్లు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 1. మార్కాపురం మున్సిపాలిటీ 2 కేటాయించామన్నారు. ఓపెన్ కేటగిరిలో 26 బార్లకు దరఖాస్తులు స్వీకరణకు చివరి తేది ఈ నెల 29 సాయంత్రం 6 గంటల వరకు పొడిగించామన్నారు. ఈ నెల 30న ఉదయం 8 గంటలకు కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం భవనంలోని ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక హాలులో ఓపెన్ కేటగిరీ గీతకులాల వారికి సంబంధించి బార్లను డ్రా ఆఫ్ లాట్స్ (లాటరీ) విధానంలో బార్ల కేటాయింపు జరుగుతుందన్నారు. బార్లకు అప్లికేషన్లు ఆన్లైన్, ఆఫ్ లైన్, హైబ్రిడ్ పద్ధతుల ద్వారా అప్లికేషన్లు స్వీకరిస్తామన్నారు. అప్లికేషన్ ఫీజు ప్రతి అప్లికేషన్‌కు రూ.5 లక్షల ఫీజు, పది వేల రూపాయలు ప్రాసెసింగ్ ఫీజుగా నిర్ణయించామన్నారు. అప్లికేషన్ ఫీజు నాన్ రిఫండ్డబుల్ అని, ఒకే వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేయవచ్చని తెలిపారు. దరఖాస్తుదారుడు 21 సంవత్సరాల వయసు పూర్తయి ఉండాలన్నారు.. ప్రభుత్వ నిబంధనల అనుసరించి ఆసక్తి కలిగిన వారు పొడిగింపబడిన చివరి తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

'జిల్లాలకు మహిళల పేర్లు పెట్టాలి'

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ఎక్కడా మహిళల పేర్లు పెట్టకపోవడం విచారకరమని నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం రాష్ట్ర గౌరవధ్యక్షురాలు టి అరుణ (నరసం), ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ నాయకులు కొల్లా మధు, శరత్ మంగళవారం ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఒంగోలు, విజయవాడ నగరాల్లో ఆరు సంవత్సరాల క్రితం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో రెండు జిల్లాలకు మహిళల పేర్లు పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు గుర్తు చేశారు.

45 ప్రజాశక్తి
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యలపై నిత్యం అక్షర సమరం సాగిస్తూ
కార్మిక, కర్షక, ఉద్యోగ, అభ్యున్నతికి పాటుపడుతున్న
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్టు మిత్రులకు,
సిబ్బందికి హృదయపూర్వకశుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
త్రిపురాంతకం మండలం, ప్రకాశం జిల్లా

45 ప్రజాశక్తి
ప్రజాశక్తి 45వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
ముందుకు సాగుతున్న ప్రజాశక్తి దినపత్రికకు
మరియు జర్నలిస్టు మిత్రులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
శేషం రంగబాబు
వైసీపీ లీడర్, విశ్వనాధపురం, త్రిపురాంతకం

ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ

ప్రజాశక్తి- భట్టిప్రోలు

రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ డిమాండ్ చేశారు. హామీలు చేయని పక్షంలో అక్టోబర్‌లో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కమిటీ సమావేశం భట్టిప్రోలులో ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు దీపాల సత్యనారాయణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకష్ణ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గతేడాది జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. అవి ఇంతవరకు అమలు కాలేదన్నారు. ఈ ఏడాది ఆగస్టు 7న నేతన్న నేస్తం కింద కార్మికులకు ఒక్కొక్కరికీ రూ.25 వేల వంతున ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీ కూడా ఇంత వరకూ అమలు కాలేదన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం బడ్జెట్‌లో చేనేత కార్మికుల త్రిప్ట పండు కోసం రూ. 5 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. నేటికీ నిధులు విడుదల చేయలేదన్నారు. ఈ ఏడాది కూడా రూ.5 కోట్లు కేటాయించి ఇంతవరకూ నిధులు విడుదల చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బట్టు నాగమల్లేశ్వరరావు, గొట్టుముక్కల మురళీకష్ణ, ఆకురాతి శ్రీనివాసరావు, కౌతరపు పార్ధసారథి, కారంపూడి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పిల్లల మర్రి బాలకష్ణ తదితరులు

'కుందేరు'ను అభివృద్ధి చేద్దాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల

కుందేరును సమిష్టిగా అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుదామని చీరాల ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య తెలిపారు. స్థానిక ఆర్‌టిఒ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో విస్తత స్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుందేరు పరిసర ప్రాంతాలు గతంలో పర్యవేక్షణ లోపంతో అన్యాక్రాంతం అయినట్లు తెలిపారు. అన్యాక్రాంతమైన భూమిని గుర్తించాలన్నారు. కుందేరు సరిహద్దులలో సర్వే రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ఆక్రమణల తొలగింపు విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఈ సమస్యలను అధికారులు సీరియస్‌గా పరిగణించి వెంటనే నివేదికలు సమర్పించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుందేరును ఆధునీకరణ చేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అందరూ సహకరించాలన్నారు. కకుందేరును కాపాడుకోవడం మనందరీ బాధ్యత అని తెలిపారు. కుందేరు శుద్ధి, రక్షణ, పర్యావరణ పరిరక్షణకు అనువైన చర్యలు తీసుకోవాలన్నారు. కుందేరును పర్యాటక ప్రాంతంగా అభివద్ధి చేసే అవకాశాలపై పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతులపై దష్టి సారించి, కాలుష్యాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలన్నారు. ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తహశీల్దారు గోపి కష్ణ, నీటిపారుదల శాఖ, పర్యావరణ శాఖ, పట్టణ ప్రణాళిక, శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ, మండల వ్యవసాయ అధికారి భాస్కర్ రావు పర్చూరులోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని ఎరువులు నిల్వలను పరిశీలించారు. స్టాకు రిజిస్టర్లను పరిశీలించి డీలర్లకు తగిన సూచనలు చేశారు. ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని సూచించారు. ఖరీఫ్ సీజన్ పంటల సాగు మొదలవుతున్న దష్ట్యా ప్రభుత్వం రైతులకు అవసరైన అన్ని రకముల ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు వదంతులు నమ్మవద్దని కోరారు.

వేమూరు : ఎరువులు , పురుగు మందుల దుకాణదరులు అక్రమ నిల్వలు చేసినా, అధిక ధరలకు విక్రయించినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని తహశీల్దారు భీమవరపు సుశీల హెచ్చరించారు. మండల పరిధిలోని పలు దుకాణాలను మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ ఎరువులు ఎంఆర్‌పి కంటే అధిక దరలకు విక్రయిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రేమ సాగర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వేమూరులో ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

పంగులూరులో ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

పంగులూరు : డిటర్జెంట్ బార్లు తయారు చేసే శివ విఘ్నేశ్వర ఇండస్ట్రీస్‌లో మండల స్థాయి ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం మంగళవారం తనిఖీ చేశారు. డిటర్జెంట్ తయారీలో యూరియా వినియోగిస్తున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం జయ ఆగ్రో ఏజెన్సీస్, రేణంగివరంలోని ఎరువుల షాపును పరిశీలించారు. పంగులూరులోని మన గ్రోమోర్ సెంటర్ లో 417 యూరియా బస్తాలు నిల్వ ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎరువుల షాపు యజమానులు అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులు పక్క దారి మళ్లీస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పి.శింగరావు, వ్యవసాయ శాఖ అధికారి డి. సుబ్బారెడ్డి ,పోలీస్ అధికారి పాల్గొన్నారు.

బాపట్లలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

ప్రజాశక్తి -బాపట్ల

ప్రకృతి సహజ సిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలనే వినాయక చవితి పండుగకు వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాధ రెడ్డి తెలిపారు. ఒంగోలు కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో తయారుచేసిన మట్టి వినాయక ప్రతిమలను పట్టణంలో గడియార స్తంభ వద్ద మున్సిపల్ కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసే వినాయక ప్రతిమల వినియోగంతో జల కాలుష్యం పెరిగిపోయి పర్యావరణం దెబ్బతింటుందన్నారు. వాటి స్థానంలో మట్టి ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ బోర్డు అసిస్టెంట్ ఇంజినీర్ వై.భాస్కర్ వర్మ , ప్రొటెక్ట్ ఎన్‌జిఒ సభ్యుడు చంద్రారెడ్డి , ఐటిసి ప్రతినిధి ఎంఎస్‌ఎన్.రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి బిఎస్.నారాయణ భట్టు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్చూరు : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూర్ సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రజలకు 650 మట్టి వినాయక ప్రతిమలు, వినాయక వ్రతకల్ప పుస్తకాలను పంపిణీ చేశారు. పర్చూరు గంగ మినరల్ వాటర్ ప్లాంట్ వద్ద మంగళవారం పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టివి వినాయక విగ్రహాలను పర్యావరణహితం కోసం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి రసాయనాలు వినియోగించకుండా తయారు చేసిన గణేష్ విగ్రహాలను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తోకల కష్ణమోహన్, కోమటి ఆంజనేయులు, నాగుబైరు శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, పాబోలు వెంకటేశ్వర్లు, దొప్పలపూడి శేషుబాబు, పంబి సదానందరెడ్డి, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని గురుస్వామి సుబ్బారావు తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా శాసనమండలి మాజీ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సమకూర్చిన ఐదువేల వినాయక మట్టి ప్రతిమలను పట్టణంలో గడియార స్తంభం వద్ద ప్రజలకు మంగళవారం పంపిణీ చేశారు. పర్యావరణ హితాన్ని ఆకాంక్షిస్తూ రెండు దశాబ్దాలుగా సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో మట్టి మట్టి వినాయక ప్రతిమలు ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు గురుస్వామి సుబ్బారావు తెలిపారు.

అద్దంకి : వినాయక చవితి పర్వదినం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ వారి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ నాయకులు మాట్లాడుతూ ప్రకతిలో కాలుష్య నివారణ కోసం సహజ సిద్ధంగా తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలు మాత్రమే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ బాచిన శివ ధర పూర్ణచంద్రరావు, సెక్రెటరీ అలహరి హరిప్రసాద్, పూర్వ అధ్యక్షుడు చిన్ని మురళీకష్ణ,షేక్ మొహమ్మద్ రఫీ, చప్పిడి వీరయ్య, పువ్వాడ రామకోటేశ్వరావు, అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న రోటరీ నాయకులు

ఆర్థిక సాయం అందజేస్తున్న ఫ్రెండ్స్

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -బాపట్ల

కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఓ వ్యక్తికి ఫ్రెండ్స్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. బాపట్ల మండలం మరుప్రోలు వారి పాలెం గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో మహేష్ వైద్య ఖర్చుల నిమిత్తం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షుడు వేజెండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల సురేష్, కోశాధికారి సువర్ణ రాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, శివ, రాజా రమేష్ పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి-అద్దంకి

మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులకు పంచాయతీ పురోగతి సూచిక 2.0 పై రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శిగయ్య మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. పంచాయతీల అభివద్ధి, 9 థీమ్స్ ద్వారా 164 ఇండికేటర్లతో కొలుస్తారని తెలిపారు. వాటి ఆధారంగా గ్రామ పంచాయతీలకు గ్రేడులు ఇస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- అద్దంకి

ట్రాన్స్ జెండర్స్ పట్ల వివక్షత చూపించకూడదని, వారి గౌరవానికి వారి ఆత్మస్థైర్యంకు భంగం కలిగే విధంగా ఎవరూ ప్రవర్తించకూడదని అద్దంకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ జి.రమేష్ తెలిపారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ , ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకత వ్యూహం దిషా ఆధ్వర్యంలో అద్దంకి పట్టణంలోని కాలనీలో ఐఇసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ అద్దంకి ఔట్రిచ్ వర్కర్ టి. దుర్గా భవానీ తన సొంత నిధులతో ట్రాన్స్ జెండర్స్‌కు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్‌పై జాతీయ స్థాయి వర్క్‌షాపు

ప్రజాశక్తి-వేటపాలెం

సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్‌కు నేటి ఆధునిక ప్రపంచంలో ఎంతో ప్రాముఖ్యత ఉందని స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు తెలిపారు. సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్‌పై జాతీయస్థాయి వర్క్ షాప్ మంగళవారం ప్రారంభించారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్ పై రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వర్క్ షాపును మంగళవారం ప్రారంభించినట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రధాన అధ్యాపకులు మొయిద వేణుగోపాలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల పూర్వ విద్యార్థి, పూనే సిటీ బ్యాంక్ అసిస్టెంట్ వైస్ ప్రసిడెంట్ ఎం.సతీష్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నట్లు సిఎస్ఇ విభాగాధిపతి పి.హరిణి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రధాన అధ్యాపకులు మాట్లాడుతూ టెస్టింగ్ టూల్స్ సాఫ్ట్‌వేరే

మాట్లాడుతున్న సతీష్‌కుమార్

రంగాన్ని శాసించే రీతిలో అభివృద్ధి చెందుతుందన్నారు. విద్యార్థులు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యఅతిథి ఎం.సతీష్ కుమార్ మాట్లాడుతూ సెలినియం మరియు కుకుంబర్ అనే టూల్స్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్‌కు ఉపయోగపడే టూల్స్ అని తెలిపారు. ఆధునిక సాఫ్ట్‌వేర్ కంపెనీలు తమ ప్రాజెక్ట్‌లలో ఎలా అమలు పరుస్తాయో విద్యార్థులకు ప్రదర్శనా పూర్వకంగా విశదీకరించారు. సెలినియం టూల్ సాఫ్ట్‌వేర్ తయారీలో లోపాలను సరిచేయుటకు ఇది చాలా ఉపయోగ పడుతుందన్నారు.దీన్ని ఉపయోగించడం వల్ల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ దోష రహితంగా పనిచేస్తాయని తెలిపారు. కుంకుంబర్ టూల్ అనేది అడ్వాన్స్‌డ్ సాఫ్ట్‌వేర్ అని తెలిపారు. ఇది బ్యాకింగ్, స్టాక్ మార్కెట్, రిట్కెల్ ఇండస్ట్రీ, దోష రహితంగా పనిచేయటానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎ. వీరాస్వామి కో ఆర్డినేటర్ గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యా పకులు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి -పర్చూరు

మండలంలో ఎలాంటి ఎరువుల కొరత లేదని అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎఓ భాస్కరరావు తెలిపారు. మండల పరిధిలోని చెన్నంభట్లవారి పాలెం గ్రామంలో రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ రైతుల వద్ద ఉన్న పొగాకు చివరాకు వరకూ కొనుగోలు చేస్తారని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త మురళీధర్ నాయక్, ఎటిఎం హారిక, విఎఎ ఝాన్సీ, మానం సాంబశివరావు, రైతులు పాల్గొన్నారు.

అద్దంకి : మండల పరిధిలోని రైతులు బర్లీ పొగాకు సాగు చేయవద్దని ఎఓ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని వెంకటాపురం, విప్పర్ల వారిపాలెం గ్రామాల్లోపొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఓ మాట్లాడుతూ ఈ ఏడాది పొగాకు సాగును ప్రభుత్వం నిషేధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక లక్ష్మి ,సర్పంచులు అంజిరెడ్డి, బోనిగల శాంతమ్మ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యద్దనపూడిలో పంటలను పరిశీలిస్తున్న అధికారులు

రేపల్లె : మండల పరిధిలోని రాజుకాలువ గంగిడిపాలెం గ్రామాలలో వ్యవసాయ మరియు అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్ బాబు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ గోపిరాజు, ఎంపిఇఓ సతీష్, ఆయా గ్రామాల రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

యద్దనపూడి : ఖరీఫ్‌లో సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులందరూ ఈ క్రాపు నమోదు చేయించు కోవాలని పర్చూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జి. ప్రవీణ తెలిపారు. మండల పరిధిలోని గన్నవరం, పూనూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమీణ మాట్లాడుతూ ఈ క్రాపు నమోదు చేయించుకోవడం వల్ల ప్రకతి వైపరీత్యాల కారణంగా పంటలు నష్టపోయిన సందర్భాల్లో నష్ట పరిహారం పొందటానికి,పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి ఉపయోగ పడుతుందన్నారు. భూమి లేని కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు తీసుకొని ఈ క్రాపు నమోదు చేసుకుంటే అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకానికి అర్హులవుతారన్నారు. ఎఓ కుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గడువు ఈనెల 31 వరకూ పెంచినట్లు తెలిపారు. వరి, మిరప, కంది, మినుము పంటలు సాగు చేసిన రైతులు తమ వాటా ప్రీమియం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో విఎఎ సుదర్శన, విజయలక్ష్మి, శ్రీనివాసులు, టిడిపి మండల అధ్యక్షుడు నల్లపనేని రంగయ్య , ఎంపిటిసి సతీష్ , బోయపాటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ కమిటీలతో సమావేశం

ప్రజాశక్తి -పర్చూరు

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక విగ్రహాల వద్ద సిసి కెమెరాలు చేసుకోవాలని సిఐ జివిఎల్. శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీసు స్టేషన్ వద్ద వినాయక విగ్రహా కమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని పేర్కొన్నారు.లౌడ్ స్పీకర్లు, బాణాసంచ కాల్చడం వినాయక మందిరాల వద్ద నిషేధమని తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జివి.చౌదరి, ట్రైనీ ఎస్ఐ గోపి. విగ్రహా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యద్దనపూడి :వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మార్టూరు సిఐ. జివిఎల్.శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద చవితి ఉత్సవ కమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక చవితి మండపాల వద్ద డిజెలు, మైకులు తక్కువ సౌండ్‌తో పెట్టుకోవాలన్నారు.నిబంధనలు పాటించకుంటే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యద్దనపూడి ఎస్ఐ రత్నకుమారి, పోలీసు సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, శ్రీను, రవి, కష్ణ, వెంకట్రావు, సుబ్బారావు, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి-బాపట్ల

ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలని మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి తెలిపారు. బాపట్ల పట్టణంలోని రైలు పేటకు చెందిన సహదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీకి సిద్ధం చేసిన నార సంచులను మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్లాస్టిక్ వల్ల కలిగి అనర్థాల బారిన పడకుండా భావితరాలకు స్వచ్ఛమైన ప్రకతిని అందించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగంతో ప్రజలు కాలుష్యకోరాల్లో చిక్కి ప్రమాదకరమైన కేన్సర్ లాంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు స్వచ్ఛందంగా ప్లాస్టిక్‌ను నిషేధించి నూలు వస్త్రం, నారతో తయారు చేసిన సంచులను మాత్రమే వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ ఎస్ఎస్ఆర్. కృష్ణారెడ్డి ,శానిటరీ ఇన్ స్పెక్టర్ సిహెచ్. కరుణ,బి.బాబు నాగేంద్ర, విశ్రాంత మున్సిపల్ కమిషనర్ రామ శర్మ , భట్టు, మోహన్,వల్లి , కష్ణప్రియ , కాళిదాసు , మామిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల సమావేశం

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎనుబర్ల ఎలమంద అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం మొక్కుబడిగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంబి .ంచాల్సిన సమావేశం, కోరంలేనందున మధ్యాహ్నాం ఒకటిన్నర గంటల వరకు వేచి చూశారు.. ఈ నేపథ్యంలో మధ్యాహ్న సమయంలో వెల్లలచెరువు ఎంపిటిసి మేకల నాగలక్ష్మి సమావేశానికి హాజరయ్యారు. ఎంపిటిసిల సంఖ్య 6కు చేరడంతో ఎంపిడిఓ జ్యోతిర్మయి సమావేశాన్ని ప్రారంభించారు. వ్యవసాయ, ఐసిడిఎస్, విద్య, ఉపాధి అధికారులతో మాట్లాడించి సమావేశాన్ని ముగించారు. ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియల్ సభ్యుడి ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్, తహశీల్దారు రవిబాబు, ఇఓపిఆర్‌డి రాంప్రసాద్ పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-అద్దంకి

మండల పరిధిలోని కుంకుపాడులో గ్రామంలో అనపర్తి సుబ్బారావు కుమార్తె అనపర్తి సమీరా వివాహ వేడుక మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త పసుమర్తి సుధాకర్ పాల్గొని నూతన వధూవరులు నాని, సమీరాను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ముప్పవరం మాజీ సర్పంచి పసుమర్తి వెంకాయమ్మ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

ప్రజా సేవే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చీరాల

ప్రజా సేవే తన లక్ష్యమని చీరాల ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో విస్తతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణ, కమిటీల పునర్వ్యవస్థీకరణ తదితర అంశాలపై విస్తతంగా చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం క్రమశిక్షణతో అంకితభావంతో శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు తప్పకుండా లభిస్తుందన్నారు. త్యాగం చేసినా గుర్తింపు దక్కదనే అనుమానాలు లేకుండా కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తులో పార్టీ పదవులు, రాజకీయ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ కమిటీ, పార్లమెంట్ కమిటీ, మండల గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీల ఎంపికలో స్థానిక నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కరించే విధంగా ప్రతి నాయకుడు కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని తెలిపారు. క్రమశిక్షణతో, సేవాభావంతో పని చేసే నాయకులకు భవిష్యత్తులో అవకాశాలకు కొరతే ఉండదు. పార్టీ కోసం శ్రమించే వారికి ప్రత్యేక గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతారపు జనార్ధన్, కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, మామిడాల రాములు, టిడిపి సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు,ప్రతినిధులు పాల్గొన్నారు.

డిజిటల్ ఆరోగ్య వ్యవస్థతో మెరుగైన వైద్య సేవలు

ప్రజాశక్తి -బాపట్ల

సమగ్రమైన డిజిటల్ ఆరోగ్య వ్యవస్థ ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్. విజయమ్మ తెలిపారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ పై ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు స్టాఫ్ నర్సులు, ఫామ్ సిస్టర్లు ,ల్యాబ్ టెక్నీషియన్లకు బాపట్ల విస్తరణ శిక్షణా కేంద్రంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ డిజిటల్ ఆరోగ్య వ్యవస్థ ద్వారా ప్రతి వ్యక్తి ఆరోగ్య రికార్డులను సురక్షితంగా భద్ర పరచనున్నట్లు తెలిపారు. దీంతో పేషెంట్ తమ ఆరోగ్యానికి సంబంధించి రికార్డును ఎప్పుడు కావాలి అనుకుంటే అప్పుడు చూసుకోవచ్చునని తెలిపారు. ప్రతి పేషెంట్ వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. ఈ సమావేశంలో స్టేట్ కన్సల్టెంట్ సుశీల ,డిపిఎంఓ డాక్టర్ మనోజ్ ,డిపిఓ ప్రేమ పావని పాల్గొన్నారు.

ప్రజలకు వినాయకచవితి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు విఘ్నాలకు సకల దేవగణాలకు అధిపతి, అని, అన్ని శుభకార్యాలలో తొలి పూజ అందుకొనే వినాయకస్వామి భాద్రపద మాసం చతుర్థి నాడు జన్మించటంతో ఆ రోజును దేశ ప్రజలు వినాయకచవితిగా జరుపుకుంటారన్నారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించుటకు సామూహిక గణపతి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారన్నారు. . విఘ్నేశ్వరస్వామిని ప్రార్థించడంతో ఎలాంటి ఆటంకాలు లేకుండా సకల కార్యసిద్ధి జరిగి ఆనందమయ జీవితం ప్రాప్తిస్తుందన్నారు.



వైసిపి నేతల

ఇళ్లు కూల్చడం అన్యాయం

ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

ముండ్లమూరు మండలం, పసుపుగల్లులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముండ్లమూరు మండల అధ్యక్షుడు చింతలపూడి శ్రీనివాసరెడ్డి ఇళ్లను పోలీసుల ద్వారా కూల్చడం అన్యాయమని దర్శి ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు పట్టా భూములలో ఉన్న ఇండ్లను కూల్చడం సరైంది కాదన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి అరాచకాలు జరగలేదని చెప్పారు. స్థానిక సిఐ వై.రామారావు, ఎస్ఐలు మురళి, కమలాకర్, మల్లికార్జునలతో కలిసి మంగళవారం ఉదయం 6 గంటలకు పశువుగల్లు గ్రామానికి వెళ్లి ఇండ్లు పడగొట్టారని, అడ్డు వచ్చిన మహిళలను కూడా పోలీసులు నెట్టివేయటం సరైంది కాదని పేర్కొన్నారు. వైసిపి నాయకులపై ఇలాంటి కక్ష సాధింపు చేయడం గతంలో ఎప్పుడూ లేదన్నారు. దర్శి మండలం, తూర్పు వీరాయపాలెంలో కూడా వైసీపీ నాయకుడు ముప్పరాజు శ్రీనుకు చెందిన ఇల్లును కూడా కూల్చారన్నారు. పోలీసులు టిడిపి నాయకులకు ఊడిగం చేయడం, వాళ్ల చెప్పినట్టు చేయడం తగదన్నారు మహిళలను ఇష్టానుసారంగా మాట్లాడి పోలీసులు నెట్టివేయటం, దూషించటం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. ఈ విషయం జిల్లా ఎస్పీ, డీజీపీల వద్దకు కూడా తీసుకెళ్తామన్నారు. దర్శి నియోజకవర్గంలో వికలాంగులవి 579 పెన్షన్లు తీసివేయటం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. వైసిపి ముండ్లమూరు మండల అధ్యక్షుడు, బాధితుడు చింతా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తాము 2002లో ఈ రేకుల షెడ్లు వేశామని, ఇది పట్టా భూమి అని, సవిటి కాలువలకు లోపలనే ఉందని చెప్పారు, కానీ ప్రభుత్వం అధికారంలో ఉందనే అహంకారంతో తన ఇళ్లను కూల్చివేశారన్నారు. మహిళలు సిఐ కాళ్లావేళ్లా పడ్డా కనికరించలేదన్నారు. తాము దేనికీ భయపడేది లేదని, ఆస్తులు పోయినా, ఇబ్బందులు కలిగించినా న్యాయం కోసం పోరాడుతూ ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, జడ్పీటిసిలు రత్నంరాజు నాగిరెడ్డి, మాజీ ఎంపీపీలు పోచం మధుసూదనారెడ్డి, ఇత్తడి దేవదానం, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యదర్శి మేడికొండ జయంతి, రాష్ట్ర కార్యదర్శి కుమ్మిత అంజిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

శాంతియుత వాతావరణంలో

చవితి వేడుకలు జరుపుకోవాలి

ఎస్పీ తుషార్‌డూడీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వినాయకచవితి పర్వదినాన్ని జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహల మధ్య, మత సామరస్యాన్ని పాటిస్తూ ఘనంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి సూచించారు. ఈ వినాయక చతుర్థి ప్రతి ఒక్కరి జీవితాల్లో సకల శుభాలు కలిగించాలని, ఎటువంటి విఘాతం లేకుండా ప్రజల తలపెట్టిన కార్యాలు సాఫల్యం పొందాలని, సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా పోలీస్ శాఖ సూచనలు, ఆదేశాలను పాటించాలని సూచించారు. పబ్లిక్ ప్రదేశాలలో పందిళ్లు లేదా మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్టించే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని, సింగిల్ విండో విధానంలో అనుమతులను సులభంగా పొందవచ్చని చెప్పారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లు వినియోగించాలని, అధిక ధ్వనులు సష్టించే పరికరాలను వినియోగించరాదని తెలిపారు. రాత్రి వేళల్లో మండపాల వద్ద ఉత్సవ కమిటీ ప్రతినిధులు తప్పనిసరిగా కాపలా వహించాలని, విలువైన వస్తువులు మండపాలలో ఉంచరాదని సూచించారు. ఇతర మతాలను లేదా వ్యక్తులను కించపరిచే విధంగా మాట్లాడరాదని, రెచ్చగొట్టే లేదా ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడరాదని హెచ్చరించారు. అదేవిధంగా అసభ్యకర నత్య ప్రదర్శనలు నిర్వహించరాదని తెలిపారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా డయల్ 100, 112 నంబర్లకు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి, పాత్రికేయులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి వినాయకచవితి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్పీ తుషార్‌డూడీ